రివర్స్ మార్ట్‌గేజ్

ఈ గృహ రుణం ఎవరికి, ఎలా వస్తుందో తెలుసా!

సంప్రదాయ గృహ రుణానికి భిన్నంగా ఇటీవలికాలంలో రివర్స్ మార్ట్‌గేజ్ లోన్లు స్థిరాస్తి మార్కెట్‌లో పాపులారిటీని సంతరించుకుంటున్నాయి. వృద్ధాప్యంలో ఏ ఆదాయం లేని ఇంటి యజమానులకు నిజంగా ఇవి ఆర్థిక భరోసానే కల్పిస్తున్నాయి. నగదు అవసరాలు లేదా ఇతరత్రా జీవన వ్యయాల కోసం ఉన్న ఇంటిని అమ్ముకొని రోడ్డునపడకుండా ఉన్న ఇంట్లోనే సంతోషంగా ఉంటూ ఆర్థిక భద్రతను పొందేలా ఈ లోన్లు సీనియర్ సిటిజన్లకు కలిసొస్తున్నాయి.

ఏయే రకాలు?

హోం ఈక్విటీ కన్వర్షన్ మార్ట్‌గేజ్

ఈ హెచ్‌ఈసీఎం పథకం అత్యంత ఆదరణ కలిగినది. రివర్స్ మార్ట్‌గేజ్ వెసులుబాటు విస్తృతంగా అందుబాటులో ఉంటుంది. 62, ఆపై వయసు కలిగినవారి కోసం దీన్ని రూపొందించారు. ఇంటి ఈక్విటీలో కొంత భాగాన్ని నగదులోకి మార్చుకోవచ్చు.

ప్రాపైటరీ రివర్స్ మార్ట్‌గేజ్

ఈ సదుపాయాన్ని ప్రైవేట్ బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు అందిస్తున్నాయి. అధిక విలువ కలిగిన ఇంటి యజమానుల కోసం దీన్ని డిజైన్ చేశారు. అయితే హెచ్‌ఈసీ ఎంకు అర్హత లేకపోతేనే దీనికి అర్హులు.

సింగిల్-పర్పస్ రివర్స్ మార్ట్‌గేజ్

ఓ నిర్దిష్ట అవసరం కోసం నగదు కావాలనుకునే ఇంటి యజమానులను దృష్టిలో పెట్టుకొని తెచ్చినదే ఈ పథకం. ఇంటి అభివృద్ధికైనా లేదా వైద్య ఖర్చులైనా కావచ్చు. దీన్ని నాన్-ప్రాఫిట్ ఆర్గనైజేషన్స్, ప్రభుత్వ ఏజెన్సీలు వాడుకొంటాయి.

అర్హత ఏంటి?

- రుణగ్రహీతకు 60 ఏండ్లు, ఆపైనే ఉండాలి. కో-బారోవర్‌గా భర్త లేదా భార్య ఉంటే వారి వయసూ 55 ఏండ్లు దాటాలి.
- ఏ ఇంటి ద్వారా మీరు రివర్స్ మార్ట్‌గేజ్ లోన్‌కు వెళ్లాలనుకుంటున్నారో.. ఆ ఇల్లు మీకు (రుణగ్రహీత) పూర్తిగా సొంతమైనదై ఉండాలి. అలాగే ఆ ఇల్లు మీ ప్రధాన నివాసమై ఉండాలి. అంతేగాక ఇంకా 20 ఏండ్లకుపైగా నివాసయోగ్యమైనదై ఉండాలి.
- రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ తీసుకునే ఇంటికి ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉండకూడదు. దానిపై ఏ అప్పులూ ఉండరాదు. ఇంటికి ఏ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు రిపేర్ చేస్తూ చక్కగా కాపాడుకోవాలి.
- రుణగ్రహీత ఆదాయం, క్రెడిట్ స్కోర్, అప్పు చెల్లించే సామర్థ్యం ఇలాంటి వేటినీ రుణదాత (బ్యాంక్ లేదా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ)లు పరిశీలించారు. ఇంటి పరిస్థితి, దానికి సంబంధించిన అన్ని అంశాలనే క్షుణ్ణంగా చూస్తారు.

ఇదీ సంగతి..

- రివర్స్ మార్ట్‌గేజ్‌లో ఇంటి విలువలో 80 శాతందాకా రుణంగా లభిస్తుంది.
- ఒకేసారి లేదా నెల, త్రైమాసిక, అర్ధవార్షిక, వార్షిక వాయిదాల్లో ఇంటి యజమాని (రుణగ్రహీత)కి రుణం సొమ్ము అందుతుంది.
- రుణం తీసుకున్నాక ఆ ఇంట్లోనే రుణగ్రహీతలు ఉండవచ్చు. ఇంటిని అమ్ముకోవడమో, లేకుంటే ఖాళీ చేయడమో, లేదా రుణగ్రహీత(లు) చనిపోయాకే రుణం, వడ్డీ చెల్లింపులు మొదలవుతాయి. అప్పటిదాకా ఎలాంటి చెల్లింపులుండవు.
- తీసుకున్న రుణం పూర్తిగా చెల్లించాకే రుణగ్రహీత (యజమాని) లేదా వారసులకు ఇంటిపై మళ్లీ హక్కులు వస్తాయి.
- రుణం చెల్లించలేని పరిస్థితులు తలెత్తితే రుణం ఇచ్చినవారు ఇంటిని వేలం వేసి బకాయిలను వసూలు చేసుకుంటారు.

ఏయే డాక్యుమెంట్లు అవసరం?

- రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ పొందడానికి ఓటర్ ఐడీ, పాన్, ఆధార్, పాస్‌పోర్ట్, ఎంప్లాయీస్ ఐడీ కార్డ్ వంటి ఐడెంటిటీ ప్రూఫ్‌లు అవసరం.
- అడ్రస్ ప్రూఫ్‌లుగా ఓటర్ ఐడీ కార్డ్, కరెంట్ బిల్లు, పాస్‌పోర్ట్ వంటివి చూపించవచ్చు.
- ఇల్లు మీదే అని చెప్పడానికి టైటిల్ డీడ్, ప్రాపర్టీ ట్యాక్స్ రశీదులు, మీ పేరిట ఉన్న కరెంట్ లేదా గ్యాస్ ఇతరత్రా బిల్లులు కావాలి.
- పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు అవసరం. కావాల్సిన మరికొన్ని పత్రాలనూ సమర్పించాల్సిందిగా రుణదాతలు కోరవచ్చు.

ఫీజులు-చార్జీలు

- ఈ రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ కోసం ఫీజులు, చార్జీలు ఆయా బ్యాంకులు లేదా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలనుబట్టి మారుతూ ఉన్నాయి.
- ప్రాసెసింగ్ ఫీజు, స్టాంప్ డ్యూటీ, మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ చార్జీలు వంటివి ఉంటాయి.
- రుణం తీసుకున్నాక నిబంధనలకు విరుద్ధంగా ముందే చెల్లించినా, ఒక బ్యాంక్ నుంచి మరో బ్యాంక్ లేదా సంస్థలకు మారినా జరిమానాలు పడుతాయి.
- హోం ఇన్సూరెన్స్ పాలసీకి సంబంధించి అన్ని ప్రీమియంల చెల్లింపులు సకాలంలో ఉండాలి.

గుర్తుంచుకోండి

- సాధారణ గృహ రుణాలతో పోల్చితే ఈ రివర్స్ మార్ట్‌గేజ్ లోన్లపై అధిక వడ్డీరేట్లు పడుతాయి.
- మార్కెట్ ట్రెండ్‌కు తగ్గట్టే ఫిక్స్‌డ్ లేదా ఫ్లోటింగ్ రేట్ల విధానాలను రుణగ్రహీతలు ఎంచుకోవచ్చు.
- ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 10(43) కింద ఈ రుణం ద్వారా అందుకునే లంప్సమ్ లేదా వాయిదా చెల్లింపుల ఆదాయంపై సీనియర్ సిటిజన్ల (రుణగ్రహీతలు)కు పన్ను మినహాయింపుంటుంది.
- ఈ లోన్ తీసుకునేటప్పుడు తెలియకపోతే ఏ డాక్యుమెంట్లపైనా సంతకాలు చేయవద్దు. గుర్తుతెలియని సంస్థలు ఆఫర్ చేసే రివర్స్ మార్ట్‌గేజ్ లోన్ల వైపు వెళ్లకపోవడమే మంచిది.
- మరింత సమాచారం, అవగాహన కోసం బ్యాంకులకు నేరుగా వెళ్లి, అక్కడి ప్రతినిధులను సంప్రదించడం ఉత్తమం.
- రుణం కావాలనుకునేవారికి ఆన్‌లైన్ దరఖాస్తుతో 4 రోజుల్లోనే అప్రూవల్ ఇస్తున్న దేశంలోని పలు ప్రైవేట్ బ్యాంకులు.



మార్కెట్‌పై బేర్ పట్టు

మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లలో నష్టపుటేరులు పారుతున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ కఠిన ద్రవ్య వైఖరి దిశగా అడుగులు వేస్తుండటం మదుపరులకు అస్సలు రుచించడం లేదు. ఈ క్రమంలోనే అంతకు ముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఏకంగా 4,091.53 పాయింట్లు లేదా 4.98 శాతం కోల్పోయి 79వేల మార్కుకు దిగువన 78,041.59 వద్ద ముగిసింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 1,180.80 పాయింట్లు లేదా 4.76 శాతం దిగజారి 24వేల మార్కును చేజార్చుకొని 23,587.50 దగ్గర స్థిరపడింది. దీంతో ఈ వారం కూడా ఇన్వెస్టర్లు అమ్మకాల ఒత్తిడికే లోను కావచ్చన్న అంచనాలున్నాయి. ఫలితంగా ప్రధాన రంగాల్లో లాభాల స్వీకరణకు వీలుందంటున్నారు. ఇక ఈ వారం డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ కదలికలు కూడా ప్రధానమే. అలాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలూ ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,700 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,900-24.100 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

రాజడి

ఆరోగ్య బీమా క్లెయిముల్లో తెలివిగా వ్యవహరించండిలా

ఆగండి.. తొందరొద్దు

ప్రస్తుతం ఆరోగ్య బీమాపై అందరిలోనూ అవగాహన పెరిగింది. ఎప్పుడు, ఎవరికి ఏమవుతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్న మనకు బీమా.. కొండంత అండగానే చెప్పాలి. అయితే ఈ బీమా క్లెయిముల్లో మాత్రం చాలామంది తొందరపాటుతో వ్యవహరిస్తున్నారు. దీంతో బీమా ప్రయోజనాలను పాలసీదారులు పెద్ద మొత్తంలో కోల్పోవాల్సి వస్తున్నది. ముఖ్యంగా ఈ శీతాకాలంలో శ్వాసకోశ, చర్మ సంబంధ సమస్యలు, ఇన్ఫెక్షన్లు సహజం. అందుకే కంగారుపడి ప్రతీ చిన్న అవసరానికీ బీమానే ప్రత్యామ్నాయంగా చూడవద్దు. క్లెయిములకు వెళ్లవద్దు. అనారోగ్యం బారినపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోండి. సమస్య ముదిరితే వైద్యుల సలహా మేరకే పెద్ద ఖర్చులకు మాత్రమే బీమాను వినియోగిస్తే మంచిది. అసలు ఆరోగ్య బీమాలో క్లెయిములు లేకపోతే వచ్చే లాభాలెంటో తెలుసా?

నో-క్లెయిం బోనస్

ఆరోగ్య బీమా తీసుకున్నాక తర్వాతి రెన్యువల్ వరకు ఆ బీమాను ఉపయోగించకపోతే.. అందుకుగాను బీమా సంస్థలు పాలసీదారులకు ఇచ్చే ప్రోత్సాహకాలే ఈ నో-క్లెయిం బోనస్‌లు. వీటిలో క్యుములేటివ్ బోనస్, ప్రీమియంపై డిస్కౌంట్లుంటాయి.

క్రమేణా పైపైకి

తొలి సంవత్సరం ఎలాంటి క్లెయిములు లేకపోతే మలి సంవత్సరం పాలసీ తీసుకునేటప్పుడు అంతే మొత్తానికి బీమా కవరేజీ 10 శాతం మేర పెరుగుతుంది. ఉదాహరణకు రూ.20 వేలు చెల్లించి రూ.20 లక్షల పాలసీని తీసుకున్నారు. తొలి ఏడాది కాలంలో ఏ క్లెయిం చేయలేదు. దీంతో రెండో ఏడాదీ అదే రూ.20 వేలకు రూ.22 లక్షల బీమా కవరేజీ లభిస్తుంది. ఇక్కడ నో-క్లెయిం బోనస్ రూ.2 లక్షలు (10 శాతం) అన్న మాట. ఇలా తర్వాతి సంవత్సరాల్లోనూ రూ.2 లక్షల చొప్పున బీమా కవరేజీ పెరుగుతూపోతుంది. వీటినే క్యుములేటివ్ బోనస్‌లు అంటారు.

రాయితీలు

ప్రతి సంవత్సరం క్లెయిములు లేకపోతే ఆ పాలసీదారులకు ఇన్సూరెన్స్ సంస్థలు.. బీమా ప్రీమియంలపై రాయితీలనూ అందిస్తాయి. రెన్యువల్ సమయంలో ఈ తగ్గింపులను అందుకోవచ్చు. ఉదాహరణకు రూ.20 లక్షల ఆరోగ్య బీమాను రూ.20 వేలు పెట్టి తీసుకున్నారు. తొలి ఏడాది ఎలాంటి క్లెయిం చేయలేదు. దీంతో మీ ప్రీమియంలో 10 శాతం తగ్గింపు లభిస్తుంది. అంటే తర్వాతి సంవత్సరం రూ.18 వేలు చెల్లిస్తే చాలు. రూ.20 లక్షల కవరేజీ వస్తుంది. ఇలా తర్వాతి సంవత్సరాలకూ నిబంధనలకు లోబడి 10 శాతం తగ్గింపులు వర్తిస్తాయి.

చివరగా..

చిన్నచిన్న వాటికే క్లెయిములు చేస్తే ఆరోగ్య బీమా ద్వారా పొందే ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు, ఇతరత్రా సీజనల్ వ్యాధులకు ఆరోగ్య బీమాలను ఉపయోగించుకోవడం మానేయండి. పెద్ద సమస్యలు ఎదురైతేనే బీమాను వాడుకోండి. అలాగే ఆరోగ్యంగా ఉన్నప్పుడే బీమాలను తీసుకోండి. బీపీ, షుగర్ వంటివి వచ్చాక తీసుకుంటే ప్రయోజనాలకు కోతలు తప్పవు. ఆరోగ్య బీమా తీసుకునేటప్పుడు వాస్తవాలను వెల్లడించండి. ప్రీమియంలను రెగ్యులర్‌గా చెల్లించండి. నిజాలను దాస్తే ఇబ్బందులు తప్పవు. నో-క్లెయిం బోనస్‌లు.. ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్లు, ఇండివిడ్యువల్ హెల్త్ ఇన్సూరెన్స్‌లకూ వర్తిస్తాయి.





డ్రగ్స్ వేటలో డాగ్స్

- రాష్ట్రవ్యాప్తంగా సరిహద్దుల్లో క్షుణ్ణంగా తనిఖీలు
- ఈ నెలలో 641 కేజీల గంజాయి, డ్రగ్స్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన తెలంగాణ న్యాబ్ అధికారులు

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో గంజాయి, డ్రగ్స్ సరఫరాను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర యాంటీ నార్కొటిక్ బ్యూరో అధికారులు తెలిపారు. ఈ మేరకు చేపట్టిన విస్తృత తనిఖీల్లో డిసెంబర్ నెలలోనే 641 కేజీల గంజాయి, డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్టు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్‌శాండిల్య వెల్లడించారు. డ్రగ్స్‌ను పట్టుకునేందుకు 266 డాగ్స్‌ను రంగంలోకి దించామని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాక్టర్లు, బస్సులు, దేవుని రథాలు, సీఎన్జీ వాహనాల్లోని సిలిండర్లలో, పుస్తకాల రూపంలో కనిపించే డబ్బాలతో పాటు రకరకాల పద్ధతులలో డ్రగ్స్‌ను రవాణా చేస్తున్న ముఠాలను అరెస్ట్ చేశామని తెలిపారు. ఇటీవల వరంగల్ రైల్వే స్టేషన్‌లో స్నిఫర్ డాగ్‌తో తనిఖీలు చేస్తుండగా 100 మీటర్ల దూరంలోని ఓ ఇంటి మొదటి అంతస్తులో కుండీల్లో గంజాయి మొక్కలు పెంచుతున్న విషయాన్ని డాగ్స్ పసిగట్టాయని వెల్లడించారు. గంజాయి చాక్లెట్లతో విద్యార్థులు, కూలీలను టార్గెట్ చేస్తున్న ముఠాలను రాజస్థాన్ వెళ్లి పట్టుకొని, అక్కడి ఫ్యాక్టరీని మూయించామని వివరించారు. డిసెంబర్ 1 నుంచి 20 వరకు 641 కేజీల గంజాయి, 15కేజీల గంజాయి చాక్లెట్లు, 1600 గ్రాములు హాష్‌ఆయిల్, 1383గ్రాముల ఎండీఎంఏ, కేజీ ఓపియం, 97గ్రాముల ఓజీ హైడ్రా, 115 గ్రాముల చరాస్, పాపిస్ట్రా 53 కేజీలు, 44 గ్రాముల హెరాయిన్ సీజ్ చేసి, 315 మందిపై 148 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. మొత్తంగా రూ.4.45 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేసినట్టు వివరించారు.

విద్యుత్తు షాక్‌తో చనిపోతే పరిహారం 5 లక్షలు

షాక్ మరణాలకు విద్యుత్తు సంస్థల చెల్లింపు

- ఉమ్మడి రాష్ట్రంలో కేవలం రూ.లక్ష
- స్వరాష్ట్రం వచ్చాక భారీగా పెంపు
- పశువులు, జీవాల మృతికీ పరిహారం
- ఏటా పెరుగుతున్న మరణాల సంఖ్య
- పరిహారం చెల్లింపులో అధికారుల నిర్లక్ష్యం

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో విద్యుత్తు షాక్ మరణాల సంఖ్య ఏటేటా పెరుగుతూ వస్తున్నది. కరెంటు తీగలు యమపాశాలై ఏటా వందలాది మంది ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్నాయి. ఈ పరిస్థితులు బాధిత కుటంబాల్లో విషాదాన్ని నింపుతున్నాయి. ఇంటి పెద్ద మరణంతో కుటుంబాల్లో ఆర్థిక కల్లోలం వెంటాడుతున్నది. ఈ దశలో విద్యుత్తు షాక్‌తో మరణించిన వారి కుటుంబాలకు సంబంధిత విద్యుత్తు సంస్థలు పరిహారాన్ని చెల్లిస్తాయి. వ్యక్తులు మరణిస్తే వయోభేదం లేకుండా రూ.5 లక్షలు పరిహారంగా చెల్లిస్తారు. పశువుల మరణాలకు విద్యుత్తు సంస్థలు రూ.40 వేలు చెల్లిస్తుండగా, జీవాల మేకలు, గొర్రెలకు మరణాలకు రూ.7 వేల చొప్పున చెల్లిస్తున్నాయి. 2014కు ముందు వ్యక్తుల మరణాలకు పరిహారం కేవలం రూ.ఒక లక్ష మాత్రమే ఉండేది. చిన్న పిల్లలు మరణిస్తే రూ.50 వేలు, పశువులకు రూ.3 వేలు మాత్రమే ఇచ్చేవారు. మేకలు, గొర్రెలకు 2014కు ముందు ఎలాంటి పరిహారాన్ని అందించేవారే కాదు. బీఆర్ఎస్ సర్కారు చొరవతో ఈ పరిహారాన్ని పెద్ద మొత్తంలో పెంచడం విశేషం. చిన్న పిల్లలు, పెద్దలనే తేడాల్లేకుండా వ్యక్తులు మరణిస్తే రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియాగా ఇస్తున్నారు. ఘటన జరిగిన నెల రోజుల్లోపు అన్నిరకాల డాక్యుమెంట్లు జతచేసి దరఖాస్తు సమర్పించాలి. తొలుత సంబంధిత సంస్థ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) ప్రాథమిక విచారణ జరుపుతారు. ఆ తర్వాత డివిజినల్ ఇంజినీర్ (డీఈ) సమగ్ర విచారణ జరిపి పైఅధికారులకు నివేదికను సమర్పిస్తారు. అనంతరం పరిహారాన్ని సంబంధిత డీఈ కార్యాలయం నుంచే పొందవచ్చు.

కావాల్సిన డాక్యుమెంట్లు

ప్రాథమిక విచారణ నివేదిక, సమగ్ర విచారణ నివేదిక, పోలీస్ ఎఫ్ఐఆర్, పంచనామా నివేదిక, డెత్ సర్టిఫికెట్, తహసీల్దార్ జారీచేసిన చట్టపరమైన వారసుల ధ్రువీకరణ పత్రం, సంఘటన ఫొటో, సంఘటన లొకేషన్ వివరాలను దరఖాస్తుతో సహా సమర్పించాలి.

ఏడేండ్లలో 4,420 మంది మృతి

రాష్ట్రంలో విద్యుత్తు షాక్ మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గడిచిన ఏడేండ్లలో రాష్ట్రవ్యాప్తంగా 4,420 మంది విద్యుత్తు షాక్‌తో చనిపోయారు. అంటే ఏటా 700 మంది చొప్పున ప్రాణాలు కోల్పోతుండగా, రోజుకు ఇద్దరి ప్రాణాలను కరెంట్ కబలిస్తున్నది. ఈ ఏడాది మార్చిలో విద్యుత్తు తీగలు తగిలి ఏకంగా ఒకే గ్రామంలో ముగ్గురు మరణించారు. మరోచోట భార్యభర్తలు చనిపోయారు. 2024 ఆగస్టు వరకు దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ పరిధిలో 86, ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ పరిధిలో 132 చొప్పున మృత్యువాత ఘటనలు చోటుచేసుకున్నాయి. ఉత్తర తెలంగాణ డిస్కం పరిధిలోనే ఏటా అత్యధిక విద్యుత్తు షాక్ మరణాలు నమోదవుతున్నాయి.

ఇటీవలి ప్రమాద ఘటనలు

- ఈ ఏడాది ఏప్రిల్‌లో మానకొండూరు మండలం లింగాపూర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్తు షాక్‌తో రైతు చనిపోయాడు. మేలో సంగారెడ్డి జిల్లా మునిపల్లిలో ఎల్‌సీ తీసుకొని విద్యుత్తు స్తంభం ఎక్కి వైర్లు సరిచేస్తుండగా విద్యుత్తు సరఫరా జరిగి విద్యుత్తు లైన్‌మన్ మరణించాడు.
- కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం జంగమాయపల్లిలోని బోరు మోటర్ స్విచ్ ఆఫ్ చేస్తుండగా కరెంట్ షాక్ తగిలి రైతు చనిపోయాడు. ములుగు జిల్లా మండలంపల్లిలో మరో రైతు విద్యుదాఘాతంతో చనిపోయాడు.
- ఈ ఏడాది జనవరిలో అత్తాపూర్‌లో సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరేస్తూ ఓ బాలుడు విద్యుత్తు షాక్‌కు గురై మరణించాడు.
- ఈ ఏడాది ఫిబ్రవరి 12న భూపాలపల్లి జిల్లాలో వణ్యప్రాణుల నుంచి రక్షణ కోసం ఏర్పాటుచేసిన విద్యుత్తు వైరు తాకి కూంబింగ్ కోసం వెళ్లిన గ్రేహౌండ్స్ బృందంలో ఉన్న కానిస్టేబుల్ ఏ ప్రవీణ్ విద్యుత్తు షాక్‌తో మరణించారు.
- 2023 డిసెంబర్‌లో నిర్మాణంలో ఉన్న ఇంటి గోడలకు నీళ్లు పెడుతుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలకు తాకడంతో జోగులాంబ గద్వాల జిల్లా అయిజలో యుగేంధర్ మృత్యువాతపడ్డాడు.
- 2023 నవంబర్‌లో వనపర్తి జిల్లా ఖిల్లాఘనపురం మండలం రుక్కన్నపల్లిలో పొలంలో ఏర్పాటుచేసిన విద్యుత్తు వైర్లు తాకి ఇద్దరు మృతిచెందారు.
- నిర్మల్ జిల్లాలో జెండాపైపు అమర్చుతుండగా, 11 కేవీ విద్యుత్తు తీగలు తగిలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.
- విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను సరిచేస్తుండగా సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం తెల్లబల్లిలో సబ్‌స్టేషన్ ఆపరేటర్ ప్రాణాలు కోల్పోయాడు.
- సంగారెడ్డి జిల్లా పెద్ద గొట్టిముక్కలలో విద్యుత్తు తీగ తెగి ఫెన్సింగ్‌పై పడగా, పంటచేను చూసేందుకు వచ్చిన రైతు ఫెన్సింగ్‌ను ముట్టుకోవడంతో అక్కడికక్కడే మరణించాడు.
- 2023 జూలైలో సికింద్రాబాద్ లష్కర్ బోనాల సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన ఓ యువకుడు విద్యుత్తు స్తంభాన్ని ముట్టుకోవడంతో షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు.

సంవత్సరం	చనిపోయినవారు
2018-19	714
2019--20	754
2020-21	696
2021-22	733
2022-23	661
2023- 24	644
2024-25 (ఆగస్టు)	218

నష్టపరిహారం

	గతంలో	ప్రస్తుతం
వ్యక్తి	4 లక్షలు	5 లక్షలు
ఆవులు, బర్రెలు	40వేలు	40వేలు
మేకలు, గొర్లు	7వేలు	7వేలు

నేటి నుంచే సర్టిఫికెట్ వెరిఫికేషన్

హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ): గురుకులాల్లో మ్యూజిక్ టీచర్ల పోస్టులకు సంబంధించిన అభ్యర్థులకు సోమవారం నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ మేరకు ట్రిబ్ చైర్మన్ బడుగు సైదులు ఒక ప్రకటనలో తెలిపారు. మాసాబ్ ట్యాంక్‌లోని డీఎస్ఎస్ భవన్‌లో సర్టిఫికేషన్ వెరిఫికేషన్ కొనసాగుతుందని, ఎంపికైన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు అభ్యర్థులు <https://treirb.cgg.gov.in> వెబ్‌సైట్‌లో షెడ్యూల్ చూసుకోవాలని తెలిపారు.



ENGLISH VERSION - IN 4DX AT
PVR-INOX - NEXUS MALL - KUKATPALLY | IRRUM MANZIL - KHAIRTABAD
ENGLISH VERSION - IN 3D & 2D
INDRA VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
PRASADS: LARGE SCREEN - NTR GARDENS | PRASADS MULTIPLEX - NTR GARDENS | AMB CINEMAS - GACHIBOWLI | **PVR - INOX CINEMAS:** - NEXUS MALL - KUKATPALLY | IRRUM MANZIL - KHAIRTABAD |INORBIT MALL - MADHAPUR | PRESTON PRIME - GACHIBOWLI | ICON - HITECH CITY | R.K.COMPLEX - BANJARAHILLS | PLAY HOUSE HYDERA- BAD NEXT GALLERIA - PUNJAGUTTA | HYDERABAD NEXT GALLERIA - MOOSRAMBAGH | CENTRAL MALL - PUNJAG UTTA | PRISM MALL - GACHIBOWLI | ATRIUM MALL- GACHIBOWLI | GVK MALL - BANJARA HILLS | MAHESHWARI PARMESHWARI MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE - KAVADIGUDA | **MIRAJ CINEMAS :** SHALINI SHIVANI - DILSUKHNAGAR | CENTRALMALL - BALANAGAR | CINETOWN - MIYAPUR | RAGHAVENDRA - MALKAJGIRI | **CINEPOLIS:** MANTRA MALL - ATTAPUR | LULU MALL - KUKATPALLY | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | TNR NORTH CITY - KOMPALLY | **ASIAN CINEMAS:** CINESQUARE - UPPAL | RADHIKA - KAPRA | M CUBE MALL - ATTAPUR | MJR SQUARE - NARAPALLY | SHIVAGANGA - DILSUKHNAGAR | CINEPLANET - KOMPALLY | GPR - KUKATPALLY | CINEMART - R.C.PURAM | JP CINEMAS - CHANDANAGAR | TIVOLI CINEMAS - SEC'BAD | APARNA CINEMAS - NALLAGANDLA | AAA CINEMAS - AMEERPET | PLATINUM MOVIE TIME - GACHIBOWL | PLATINUM MOVIE TIME - AMEERPET | MOVIEMAX AMR MALL - MOULALI | MOVIETIME CINEMAS SKYMALL - ERRAGADDA X ROADS | BVK VIJAYALAXMI - L.B.NAGAR
HINDI VERSION IN 3D & 2D
TARAKARAMA - KACHIGUDA | PRASADS MULTIPLEX - NTR GARDENS **PVR - INOX CINEMAS:** - IRRUM MANZIL - KHAIRTABAD HYDERABAD NEXT GALLERIA - MOOSRAMBAGH | CENTRAL MALL - PUNJAGUTTA MAHESHWARI PARMESHWARI MALL - KACHIGUDA | SATTVA NECKLACE - KAVADIGUDA | **CINEPOLIS:** MANTRA MALL - ATTAPUR | LULU MALL - KUKATPALLY| SUDHA - SHALIBANDA | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | TNR NORTH CITY - KOMPALLY | **ASIAN CINEMAS:** MUKTA A2 SENSATION - KHAIRTABAD | ASR SWAPNA CINEMAS - KATEDAN
TELUGU VERSION IN 3D & 2D
DEVI 70MM | SUDERSHAN 35MM (RTC X ROADS) | MAHALAXMI - KOTHAPET | AMB CINEMAS - GACHIBOWLI | PRASADS LARGE SCREEN - NTR GARDENS | PRASADS MULTIPLEX - NTR GARDENS | **PVR - INOX CINEMAS:** - NEXUS MALL - KUKATPALLY | R.K.COMPLEX - BANJARAHILLS GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE - KAVADIGUDA : **MIRAJ CINEMAS :** SHALINI SHIVANI - DILSUKHNAGAR | GEETHA - CHANDANAGAR | CENTRAL MALL - BALANAGAR | RAGHAVENDRA - MALKAJGIRI : **CINEPOLIS:** DSL MALL - UPPAL | TNR NORTH CITY - KOMPALLY : **ASIAN CINEMAS:** CINESQUARE - UPPAL | RADHIKA - KAPRA | M CUBE MALL - ATTAPUR | MJR SQUARE - NARAPALLY | SHIVAGANGA - DILSUKHNAGAR | CINEPLANET - KOMPALLY | LAXMIKALA CINEPRIDE - MOOSAPET | SHA SHEHANSHA - HMT ROAD CHINTAL | GPR - KUKATPALLY | CINEMART - R.C.PURAM | JP CINEMAS - CHANDA NAGAR | TIVOLI CINEMAS - SEC'BAD | AAA CINEMAS - AMEERPET | CINETOWN INDRA / NAGENDRA - MIYAPUR | MOVIETIME CINEMAS SKYMALL - ERRAGADDA X ROADS | PLATINUM MOVIE TIME - AMEERPET

సీపీఐ శత వసంతాల వేడుకల